# 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 10 వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా
కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న పదవతరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నమని తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు, 1724 మంది బాలికలు మొత్తం 3449 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి విజయం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా నిస్సంకోచంగా వ్రాసే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత సంవత్సరం 92.96 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం అధిగమించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్, పరీక్షల విభాగం ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్ర శేఖర్, ఎంఈవోలు, ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మండల రైతు బంధు కన్వీనర్ తండ్రి తండ్రి మృతి.

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.

ఖానాపురం ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి. మండల కేంద్రానికి చెందిన మాజీ రైతు బంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి తండ్రి కుంచారపు రాంనర్సిమారెడ్డి(75) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మాజీ



కోఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాష, నాయకులు తక్కలపల్లి బాబురావు, రెడ్డి నాగార్జునరెడ్డి, వల్లెపు శ్రీను, మర్రి రామస్వామి, ఎస్.కె మౌలానా, పసునూరి నరసయ్య, వద్దే రాజశేఖర్, గంగాపురం రాజు, వంగా గణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ విద్యాసంస్థలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సైన్స్ ఎక్స్పురిమెంట్స్



మధిర, ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి)మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి హాజరై విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ అంశాలను, ప్రయోగాలను ను తిలకించి అభినందించారు. అనంతరం విద్యార్థులకు సి.వి రామన్ ఎఫెక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, త్రివేణి, పాషా, నాగరాజు, అజీమ్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన, గుండు నాగభూషణంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి,



ఆయన సతీమణి పద్మకు గృహోపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి%శీ%చారు, ఏదేని సమస్య ఉంటే రిటైర్డ్ ఉద్యోగులు తనను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాతశాలలో శుక్రవారం డాక్టర్ సి.వి.రామన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వివిధ రకాలైన ప్రయోగాల నిర్వహణ, విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ బాబు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి సైన్సులో వివిధ రకాల అంశాలు అభ్యసించి శాస్త్రీయతను పెంపొందించుకోవాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# రాజాపేట, రఘునాథపురం గ్రామాల్లో అమావాస్య అన్నప్రసాద వితరణ .

యాదాద్రి భువనగిరి/రాజాపేట, ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి: అమావాస్య సందర్భంగా రాజాపేట మండలం రఘునాథపురం రాజాపేట గ్రామాలలో శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్దల జ్ఞాపకార్థం రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద, రఘునాథపురం గ్రామంలోని ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట కు చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ అన్నదాన కార్యక్రమానికి బియ్యం దాతగా అందజేసారు. ఈ సందర్భంగా పుల్లూరు ఉపేందర్ కు పలువురు కృతజ్ఞతలు చెప్పారు. నంగునూరు రాజు, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, మార్త జగదీశ్వర్, గంగిశెట్టి రాజు, పెద్ది సంతోష్, పుల్లూరు శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, ఇమ్మడి నర్సింలు, ఉప్పల రమేష్, మార్త సంతోష్, పారుపల్లి



సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదన్న వడ్డన చేశారు.

# గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మధిర ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) మహాశివరాత్రి పురస్కరించుకొని శుక్రవారం గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం మెయిన్ రోడ్డు లోని వేప చెట్టు సెంటర్ నందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన శ్రీనివాసరావు మాట్లాడుతూ మధిర గ్రేటర్ వాసవి క్లబ్ తరఫున మహాశివరాత్రి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్, వేములపల్లి ప్రసాద్, కేతేపల్లి సతీష్, కార్యదర్శి కేతే పల్లి సతీష్ యూత్ వాసవి క్లబ్ అధ్యక్షులు వేములపల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు నందిగామ పురుషోత్తం, కుంచంకృష్ణారావు, కనుమూరు వెంకటేశ్వర్లు మరియు మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, పుల్లఖండం చంద్రశేఖర్, మండల మాజీ అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలురావు, దొడ్డ శ్రీనివాసరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా పలకలు పంపిణీ.



యాదాద్రి భువనగిరి/రాజాపేట ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి: సామాజిక ఉద్యమకారుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూతురు ఉద్యమ అలియాస్ ఇవాన్షిక 3వ, జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పారుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు, స్వీట్లు పంపిణీ చేసారు . ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పుట్టినరోజుల పేరిట విచ్చలవిడిగా వృధా ఖర్చు చేసే బదులు పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తన కూతురు జన్మదినం సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన వివిధ వర్గాల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి ఆదరాభిమానాలు ఎప్పటికీ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేత కడారి శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నిర్మల, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ .ప్రభుత్వ అక్రమ కేసులకు. పేషి కి హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు.

ఫిబ్రవరి 28 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 2014 వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి మాదిగల పట్ల జరుగుతున్న వివక్షత పై అప్పుడున్నటువంటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి కి మెమోరండం ఇవ్వడానికి వెళితే ఎమ్మార్పీఎస్ పట్ల దురుసుగా ప్రవర్తించి తప్పుడు ధోరణితో అన్యాక్రాంతంగా కేసులు పెట్టి ఎమ్మార్పీఎస్ నాయకత్వం పై మాదిగల పట్ల వివక్షత ఉన్నది నిజమే అని టిఆర్ఎస్ నిరూపించుకున్నది నాటి నుండి నేటి వరకు అట్టి కేసు పట్ల బాధ్యత తీసుకొని మాదిగల పట్ల ప్రేమతో ఉద్యమం పైన ఉన్న అభిమానంతో మాపై ఉన్న



నమ్మకంతో మా దగ్గర ఎలాంటి పైసా కూడా తీసుకోకుండా మమ్మల్ని అక్రమ కేసుల నుండి కాపాడాలని కంకణ బద్ధులై పనిచేస్తున్న లాయర్ చిరంజీవి గారికి ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పక్షాన ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాం అప్పుడు కేసులు అయినటువంటి ఉద్యమకారులు

1 అంబాల చంద్రమౌళి మాదిగ
2 పురుషోత్తం నారాయణ మాదిగ
3 నోముల శ్రీనివాస్ మాదిగ
4 అంతడుపుల చందర్ మాదిగ
5 బట్టు విజయ్ మాదిగ
6 శిలపాక హరీష్ మాదిగ
7 మేకల రమేష్ మాదిగ
8 చిరుపంగ చంటి మాదిగ
9 ఒంటెరి బిక్షపతి మాదిగ లు

అన్యాక్రాంతంగా కేసులు కావడం జరిగినది . పేషీకీ అటెండ్ కావడం జరిగినది.

# విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక దశ





మెదక్, ( 2025 ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి : విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువులు ఒక కీలక దశ అని ఇంటర్మీడియట్ లోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఒక మంచి ఆలోచనతో పునాదులు వేసుకోవాలని రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి అన్నారు. శుక్రవారం నాడు రామాయంపేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన స్నేహ విద్యాసంస్థల 31 వ వార్షికోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఇంటర్మీడియట్లో విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని తద్వారా విద్య నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని వారన్నారు. తల్లిదండ్రులు ఖచ్చితముగా విద్యార్థులకు బీటెక్ లో మంచి ఉత్తీర్ణత సాధించేవరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. అప్పుడే విద్యార్థులు తమ భవిష్యత్తుపై పట్టు సాధిస్తారన్నారు. సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ మొబైల్ వాడకం ద్వారా విద్యార్థులకు మంచి చెడు రెండు లాభాలు ఉంటాయని కానీ విద్యార్థులు మంచిని గ్రహించి చెడును వదిలేయాలన్నారు. అలాగే విద్యార్థుల ముంగిట మంచి రహదారి ముళ్ల ర హదారి రెండు ఉంటాయని మంచి రహదారిని ఎన్నుకున్న జీవితం ప్రాథమిక దశలో సాఫీగా సాగిపోతుంది కానీ అంతిమ దశలో కష్టపడాల్సిస్తుందని ఆయన అన్నారు. అలాగే ముళ్ల రహదారిని ఎన్నుకున్న విద్యార్థులు కష్టపడి చదువుకొని పైకొచ్చి తద్వారా తమ అంతిమ దశలో మంచి ఉద్యోగాన్ని సంపాదించి తల్లిదండ్రులకు పేరు తెస్తారు అన్నారు. తల్లిదండ్రులకు గురువులకు సమాజంలో మంచి పేరు రావాలంటే విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ కీలకమని ఇంటర్మీడియట్లో మంచిగా కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించి ఒక డాక్టర్ ఒక ఇంజనీర్ ఒక పోలీస్ ఆఫీసర్ కావాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక తాసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి చదువుకొని తమను కష్టపడి చదివిస్తున్న



తల్లిదండ్రులకు మంచి జీవితాన్ని ఇవ్వాలని ఆమె సూచించారు. ప్రస్తుత సమాజంలో అబ్బాయిల కంటే అమ్మాయిలే శ్రద్ధ చూపి ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని అబ్బాయిలు కూడా అమ్మాయిలతో పోటీపడి మంచి ఫలితాలు సాధించాలని ఎమ్మార్వో రజనీకుమారి సూచించారు. అంతకుముందు స్నేహ విద్య సంస్థల చైర్మన్ వలిలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 1998లో స్నేహ విద్యాసంస్థలను స్థాపించానని అప్పటినుండి స్నేహ విద్య సంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను స్నేహ సంస్థల ద్వారా ఉన్నతంగా తీర్చిదిద్ది ఎంతోమంది డాక్టర్లుగా, సాఫ్ట్ వేర్ ఇంజనీరులుగా స్థిరపడ్డారన్నారు. అలాగే మీరు కూడా మంచిగా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు మీరు చదివిన స్నేహ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వలిలిశెట్టి సత్యనారాయణ, స్థానిక సీఐ వెంకటరాజా గౌడ్, తహసిల్దార్ రజనీకుమారి, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవి విరమణ సర్వసాధారణం : జిల్లా కలెక్టర్

మెదక్, ( 2025 ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం పదవి విరమణ పొందారు. జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు, ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణం లో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. డి పి ఆర్



ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు.

29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధా ద్వారా ఉత్తమ భవిత : కలెక్టర్

మెదక్, ( 2025 ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి : విద్యార్థుల్లో కృత్రిమ మేధా ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు .

పాఠశాలలో కృత్రిమ మేధా కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం నంబంధించి కృత్రిమ మేధా(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు. కృత్రిమ మేధా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే



విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నెంబర్ -02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ.ఐ.సీ.సీ. రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో చిన్నారెడ్డి భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): ఏ.ఐ.సీ.సీ. తరపున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాద పూర్వకంగా సమావేశమాయ్యారు. హైదరాబాద్



లోని దిల్ కుశ అతిథి గృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా భేటీ అయిన సందర్భంగా శాలువతో సన్మానించి మీనాక్షి నటరాజన్ కు జిల్లెల చిన్నారెడ్డి స్వాగతం పలికారు. ఏ.ఐ.సీ.సీ. తరపున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా తొలిసారిగా హైదరాబాద్ విచ్చేసిన మీనాక్షి నటరాజన్ తో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై జిల్లెల చిన్నారెడ్డి చర్చించారు.

## ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ సస్పెండ్




బెల్లంపల్లి, పిబ్రవరి28 (వుదయం ప్రతినిధి)మంచిర్యాల జిల్లా వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తా ఆదేశాలు జారీ చేశారు..

ఆశ్రమ పాఠశాలకు చెందిన 28 క్వింటాళ్ల బియ్యం కోటపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి తీసుకున్నట్లు చూపించి 18 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రైవేటు వాహనంలో తరలించడం పై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు..విచారణలో అవకతవకులు జరిగినట్లుగా తేలడం తో విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తా ఆదేశాలు జారీ చేశారు..

## సుదీర్ఘకాలం సేవలు అందించిన నర్సాపూర్ ఎస్సై : జిల్లా ఎస్పీ



మెదక్, ( 2025 ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి : సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న నర్సాపూర్ ఎస్సై యస్. శ్రీనివాస్ ని కుటుంబ సమేతంగా మెదక్ జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీనివాస్ దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో కీలకపాత్ర పోషించి ప్రస్తుత సమాజం శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించినందుకు ఎంతగానో అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1982 వ సంవత్సరంలో శ్రీనివాస్ పోలీసు కానిస్టేబుల్ గా మెదక్ జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 43 సంవత్సరాల 6 నెలల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. సర్వీసులో భాగంగానే 2001 లో హెడ్ కానిస్టేబుల్ గా, 2011 లో ఏఎస్ఐగా, 2015లో ఎస్సైగా అంచలంచలుగా పదోన్నతి పొంది ప్రస్తుతం నర్సాపూర్ లో విధులను నిర్వర్తించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసులు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది ఎస్సై యస్. శ్రీనివాస్ చివరగా జిల్లా ఎస్పీ, సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యస్. మహేందర్, యస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, వాళ్య నాయక్, కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## టైలర్స్ డే వేడుకల్లో గూడెం మధుసూదన్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): ప్రస్తుత పోటీ ప్రపంచంలో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు (దర్జీ) కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే పురస్కరించుకొని.. పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో దర్జీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో గూడెం మధుసూదన్ రెడ్డి గారు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. మేరు కులస్తుల కోసం గతంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశంలోసొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను వారికి పెద్దపీట వేశారని తెలిపారు.



భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, అంతిరెడ్డి, చంద్రకుమార్, పఠాన్ చేరు టౌన్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, ఉప అధ్యక్షులు సీహెచ్ యాదవులు, ప్రధాన కార్యదర్శి చంద్ర కుమార్, సహాయ కార్యదర్శి పాండు , సంజీవ రాయుడు, పరమేష్ , విఠల్ మరియు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సోమన్న పదవి విరమణ.



బయ్యారం(వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 28.వెంకట్రాంపురం పోస్ట్ ఆఫీస్ లో బి పి ఎమ్ గా విధులు నిర్వహిస్తున్న ఐ.సోమన్న వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు.సోమన్నకి ఐదు సంవత్సరాల సర్వీస్ ఉండగా ఆరోగ్యరీత్యా పరిస్థితి బాగా లేక ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం బయ్యారం ఎస్ఓ ఎస్పి ఎమ్ ,బయ్యారం తపాలా శాఖ పోస్ట్ మాస్టర్లు ఏబీపీలు ఏమో మల్లికార్జున్ పాల్గొన్నారు.సోమన్న కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం తపాలా శాఖ బిపిఎం అండ్ ఏబీపీఎం, ఎస్ఓ ఎస్పి ఎం శ్రీనివాస్ రావు, ఎంఓ మల్లికార్జున రావు, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిపిఎం గట్టు కమలాకర్, లక్ష్మారెడ్డి, వెంకన్న బాబు, సూర్య నాయుడు,సత్యం భాస్కర్, హరిప్రసాద్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరబోయిన మల్లేష్ యాదవ్ కి ఘన సన్మానం



హైదరాబాద్,ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన సిరబోయిన మల్లేష్ యాదవ్ కి మోటకొండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ సేవాదళ్ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ భూమండ్ల బంగారి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్ మాజీ వార్డు నెంబర్ భూమండ్ల మల్లేష్ సీనియర్ నాయకులు బాల్ద వెంకటేష్ గాజుల వెంకటేష్ వడ్డబోయిన పాండు జంపాల నాగచందర్ భువనగిరి ఎల్లయ్య సిరబోయిన వెంకటేష్ యాదవ్ సీస రాములు గౌడ్ రేగు అశోక్ గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్,ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట మున్సిపల్ 23 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి బాణాల ఇందిరా భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల రాంబాబు గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి వరంగల్ జిల్లా



పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి.

### ఎం సిపిఐ యు మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్

సంగెం ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి ఎం సిపిఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని తహసిల్దార్ ఆరు గ్యారెంటీ ల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయకుండా గత ప్రభుత్వం ఇంత చేసింది మొత్తం తిన్నది అంటూ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ ప్రజలను మధ్య పెడుతూ కాలం నిలదీస్తున్నది. ఆరు గ్యారెంటీ ల విషయంలో రైతాంగానికి నంబంధించిన మహిళలకు సంబంధించిన ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఏమైంది. ఇప్పుటి వరకు రైతులకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేయకపోవటం వలన రైతులు అనేక అప్పుల పాలై ప్రవేట్ వ్యక్తుల ద్వారా అప్పులు తీసుకొని కట్టలేకపోతున్నారు. అప్పులపాలైనారు దీనికి కారణం ప్రభుత్వమేనని రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు కొంతమంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం బాధాకరం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని ఓట్ల ద్వారా అధికారం చేపట్టి 15 16 నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు గ్యారెంటీలు అమలు చేయక పోయింది కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరి మీద ఒకరు తిట్టుకుంటూ అసెంబ్లీలో కోట్లాట పెట్టుకుంటున్నారు ఈ కోట్లాట మరిచిపోయి ప్రజల సమస్యలపై ప్రజలకు ఏం కావాలి ప్రజలకు ఏ సమస్య చేయాలి ప్రజా సమస్యలపై బడ్జెట్ ని కేటాయించాలి. తక్షణమే వచ్చే అసెంబ్లీ బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజలకు సౌకర్యలు కల్పించాలి లేనిపక్షంలో ప్రజలందరినీ సమీకరించి ఎమ్మార్వో ఆఫీసుల ముందు ప్రజా ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోనె రామచందర్, రౌతు శ్రీనివాస్, కుమర్, జక్కా అశోక్, దత్త దూడయ్య, వరికల రామారావు, ఎనబోతుల సాంబయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## జయశంకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం




ఘట్కేసర్ ఫిబ్రవరి 28 / వుదయం ప్రతినిధి : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో శుక్రవారం రోజున జయశంకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఆయుష్ మిషన్ ఆయుష్ గ్రామ్ వైద్య శిభిరన్ని వారి వైద్య బృందం వొచ్చి కాలనీ ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది అని జయశంకర్ అసోసియేషన్ కమిటీ విలేకరులకు తెలియజేసారు. ఈ వైద్య శిభిరం ప్రతి నెల 4వ శుక్రవారం నాడు ఏర్పాటు చేస్తామని చెప్పారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ అసోసియేషన్ అధ్యక్షులు కే కే ఉపేందర్ మాజీ అధ్యక్షులు బోడిగే శ్రీనివాస్ జె ఏ పి స్ హోమియో మెడికల్ కాలేజ్ వైద్యులు క్యాంపు ఆపిసర్ ఎం. కె విశ్వంబర్ మరియు వైద్య బృందం డాక్టర్ గణేష్, డాక్టర్ రేష్మ, డాక్టర్ ప్రీతి, డాక్టర్ జోసన, డాక్టర్ సుష్మ , చిన బాబు, వసంతమ్మా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ లైబ్రరీ కి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ బహుకరణ

యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : ఆనంతరం లోని మహాత్మ జ్యోతిబాపూలే ( ఎస్ ఓ ఈ ) స్కూల్ లైబ్రరీ కి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 45 వేల రూపాయల ( ఐఐటి, నీట్, సివిల్స్ కోసం ) బుక్స్ ను అందజేశారు. రోటరీ క్లబ్ మెంబెర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల రాష్ట్ర ఆధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, అడ్వకేట్ ఎంఏ రహీం లు వారి సొంత నిధులతో లైబ్రరీకి బుక్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం డిగ్రీ అండ్ పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ....

స్టేట్ స్టేట్ మొత్తానికి ఎస్ ఓ ఈ క్యాంపస్ మన భువనగిరి పరిసర ప్రాంతంలో ఉందని వారికి ఐఐటి,



నీట్ బుక్స్ పేద విద్యార్థులకు అందించడం ద్వారా వారు ఈ బుక్స్ లైబ్రరీ ద్వారా ఉపయోగించుకొని మంచి ఫలితాలను పొందుతారని, ఈ విద్యార్థులందరూ సైంటిస్టులు, మేధావులుగా నిలుస్తారని రాబోవు భవిష్యత్తు అంతా ఈ విద్యార్థులదే అని, ఆ సంకల్పంతోనే ఈ పేద విద్యార్థులకు ఐఐటి నీట్ బుక్స్ ను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు అండగా ఉంటానని భవిష్యత్తులో కూడా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

కళాశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ....

రోటరీ క్లబ్ భువనగిరి వారు మా లైబ్రరీకి సుమారు 45 వేల రూపాయల బుక్స్ ఇవ్వడం ద్వారా మా విద్యార్థులకు లైబ్రరీ ద్వారా చదువుకోవడానికి




అవకాశం ఉందని వారు బుక్స్ ను ఉపయోగించుకొని భవిష్యత్తు లో సైంటిస్టులుగా ఐఐటి ఫౌండేషన్ పొందుతారని మా గురుకులానికి ఇంతటి బుక్స్ అందించిన రోటరీ క్లబ్ భువనగిరి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ బుక్స్ నీ ఉపయోగించుకొని విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించెల మ వంతు కృషి చేస్తామని, మంచి పౌరులుగా తయారు చేస్తామని, దేశ సేవలో పాల్గొనే విధంగా విద్యార్థులను తయారు చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కరికె నర్సింగరావు సెక్రటరీ కూచిపట్ల సత్యనారాయణ డిప్యూటీ గవర్నర్ సింగన బోయిన నరసింహ యాదవ్ సెక్రటరీ జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ ఏంపల్ల వెంకటరెడ్డి ట్రెజరర్ ఇటుకల దేవేందర్ చారి మరియు మహాత్మా జ్యోతిబాపూలే అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సైన్స్ ఫేర్

కరస్పాండెంట్ గట్ల.శ్రీనివాస్






ధర్మపురి ఫిబ్రవరి 28(వుదయం విలేకరి):విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించామని శ్రీవాణి విద్యాలయం కరస్పాండెంట్ గట్ల.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో శ్రీవాణి విద్యాలయంలో సైన్స్ డే పురస్క రించుకుని విద్యార్థులకు సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ లో 150 మంది కి పైగా విద్యార్థులు వివిధ ప్రాజెక్టు నమూనాలను తయారు చేయగా వాటిని కరస్పాం డెంట్ పరిశీలించి విద్యార్థుల నైపుణ్యాన్ని అభినం దించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లా డుతూ శాస్త్రీయ సాంకేతిక విద్య పై పిల్లలకు అవ గాహన కల్పించడం వలన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటా రని,తల్లిదండ్రులు సైతం పిల్లలకు శాస్త్ర సాంకేతిక శిక్షణపట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు సంగనభట్ల దినేష్, సంతోషి, తోట శంకర్ ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమ మిత్రుల ఔదార్యం

## క్యాన్సర్ బాధితుడికి రూ.1.63 లక్షల విరాళాలు

ధర్మపురి ఫిబ్రవరి 28(వుదయం విలేకరి):కూరగాయల షాప్ లో పని చేస్తూ అతి కష్టం మీద కుటుంబాన్ని పోషిస్తున్న ఓ నిరుపేదకు క్యాన్సర్ వ్యాధి సోకడంతో ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.63 లక్షలు విరాళాలు అందించి అండగా నిలిచారు.వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన నరెందుల దామోదర్ ఓ కూరగాయల షాపులో పనిచేస్తూ , పేదరికంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు.



క్యాన్సర్ వ్యాధి సోకడంతో కుటుంబం ఖర్చులతో పాటు వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.వీరి దీన స్థితిని తెలుసుకున్న ధర్మపురి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ఫిబ్రవరి 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి దామోదర్ భార్య గంగాభవాని బ్యాంకు ఖాతాకు రూ. 1.63 లక్షలు విరాళాలు పంపించగా వాటి నుండి తక్షణ వైద్య ఖర్చులకు రూ. 50 వేలను స్థానిక సీఐ రాం నర్సింహరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి పంపిణీ చేయించారు. మిగతా విరాళాలను భవిష్యత్ వైద్య ఖర్చులకు తన భార్య సేవింగ్ ఖాతాలో నిల్వ ఉంచారు. ఈ సందర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన దాతలను సిఐ అభినందించారు. కార్యక్ర మంలో ఎస్సై ఉదయ్ కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ పాల్గొన్నారు.

# మసీద్ లో నిఘానేత్రాలు ఏర్పాటు అభినందనీయం

సీఐ రాం నరసింహరెడ్డి



ధర్మపురి ఫిబ్రవరి 28(వుదయం విలేకరి):మసీదులో నిఘానేత్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ రాం నరసింహరెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని జామ మసీద్ లో శుక్రవారం సిఐ రాం నరసింహారెడ్డి సూచనల మేరకు ఆరు సీసీ కెమెరాలను మసీద్ కమిటీ వారు ఏర్పాటు చేయగా సీఐ చేతుల మీదుగా వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు సమాజంలో నేరాలను అదుపు చేయడానికి, చేదించటానికి ఉపయోగపడ తాయని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీస్ లతో సమానమని తెలిపారు. ప్రతి దేవాలయం, మసీద్, చర్చ్ లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సీఐ సూచించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అజ్మత్ అలీనీ సిఐ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకై ఉద్యమానికి సిద్ధం కావాలి

## టి యు డబ్ల్యూ జే నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్







నల్గొండ పిబ్రవరి 28(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లాలోని జర్నలిస్టుల హక్కులు ప్రయోజనాలు కాపాడేందుకు శా యశక్తులా కృషి చేస్తానని టి యు డబ్ల్యూ జే 143 నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ పేర్కొ న్నారు. జర్నలిస్టులకు ప్రయోజ నం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల విష యంలో కుట్రలు, కుయుక్తులతో కోతలు విధించేందుకు కసరత్తు జరుగుతున్నట్టు తమ దృష్టికి వ చ్చి%శీ%దని గుర్తు చేశారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం టి యు డబ్ల్యూ జె విస్తృతస్థాయి సమావేశ%శీ% గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించి న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యు డు వారి భాస్కర్ తో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకా డమీ మాజీ చైర్మన్ అల్లం నారా యణ సార్ దూరదృష్టి, విశాల హృ దయంతో జర్నలిస్టుల ప్రయోజనా ల దృష్ట్యా పని విభజన ఆధారంగా ఆయన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఎవరైనా అ న్యాయం తలపెట్టే ప్రయత్నాలు సా గుతున్నట్లు ప్రచారం జరుగుతు న్నందున జర్నలిస్టులు ఉద్యమా లకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టులకు అన్యా యం జరిగే ఎలాంటి ప్రయ త్నాల నైనా తిప్పికొట్టేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులకు భంగం కలగ కుండా ప్రత్యక్ష పోరాటాలకు టియు డ బ్ల్యూజే హెచ్143 జిల్లా కమిటీ సన్నద్ధంగా ఉంటుందని, ప్రత్యక్ష పోరాటాలకు మండల నియోజక వర్గస్థాయి జర్నలిస్టులందరూ ఐక మత్యంతో కలిసి రావాలని పిలు పునిచ్చారు. టీయూడబ్ల్యూజే పక్కా ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘమని, ఏ ఒక్క పార్టీకి వ్య తిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవ్వారి భాస్కర్ తెలంగా ణలో గడిచిన పదేళ్ళ కాలంలో అధికారంలో ఉ న్న ప్రభుత్వంతో స్నేహపూర్వక వాతావరణం లో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరి గిందని, జర్నలిస్టుల సంక్షేమం కో సం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించ డంతో పాటు వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరి గిందని వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండ గా నిలిచిన ఘనత టీయూడ బ్ల్యూజెదే అన్నారు. జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుం డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియ న్ గుర్తింపు కార్డులు జా రీ చేస్తామని తెలిపారు. మునుగో డు నియోజకవర్గంలోని చండూ రు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, మునుగోడు మండల నూ తన కమిటీలను వెంటనే సమన్వ యంతో ఏర్పాటు చేయాలని కోరారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్ర మే కమిటీలలో చోటు కల్పించా లని సూచించారు. జర్నలిస్టుల విస్తృ తస్థాయి సమావేశానికి హాజరై జర్నలి స్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురు పాదం మాట్లాడుతూ జర్నలిస్టుల కు పైసా ఆదాయం ఐక్యతతో మెలగడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉ నికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించా రు. ఇటీవల జిల్లా టీయూ డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులుగా నియ మితులైన పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ ను సమావేశం ఘనంగా స న్మానించింది. అనంతరం ఈ సంద ర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొద్దుపల్లి సతీష్ (టీవీ 5) , నియోజకవర్గ ప్రధా న కార్యదర్శిగా కోడి రాములు (మన తెలంగాణ) ను సమావేశం ఏకగ్రీ వంగా ఎన్నుకుంది. నియోజక వర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాద య్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బొద్దుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల క్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, జిల్లా కమిటీ నాయకులు వీరస్వామి, నరసింహ గౌడ్, సైదులు, ఎం గాల య్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పైన విద్యార్థినిలకు అవగాహన సదస్సు

వేదాంత్‌బిమౌర్య







అందోల్ , మెదక్ జిల్లా ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): అల్లాదుర్గం లో కస్తూరిభాగాంధీ స్కూల్ హెచ్ఎమ్ స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సైంటిపిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య మాట్లాడుతూ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతీ సంవత్సారం జరుపుకోవడం జరుగుతుంది.అయన చేసిన కృషికి గుర్తింపుగా 1930 సంవత్సరంలో నోబెల్ పురస్కారం దక్కిందని, దినదినం భరతదేశం అభివృద్ధి పదంలో నడుస్తున్న క్రమంలో కూడ మూడనమ్మకాల ఉబిలో కుడుకుపోయి మూడనమ్మకాల బారినపడి వారి జీవితాలను మరియు ప్రాణాలను సైతం పోగొట్టుకునే ప్రయత్నంలో ఉండడం చాల దర్భాగ్యమైన స్థితని కొనియాడుతు మూడనమ్మకాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషీ చేస్తు సమ సమాజ నిర్మాణానికి తోడ్పాటు కావలని కోరడం జరిగింది. సైన్స్ డే ని పురస్కరించుకొని మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తు వాటిపైన మ్యజిక్ ప్రదర్శన చేస్తు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ స్రవంతి , ఎస్ఎస్ఎఫ్ నాయకులు తొాక నర్సింలు, నక్క శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విజయవంతం చేయడం జరిగింది.

# ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

**ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**పరీక్షల నిర్వహణ విషయమై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**





నల్గొండ పిబ్రవరి 28(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ విషయమై చేసిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడగాగా జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకై జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణ విషయమై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లఏర్పాట్లన్నిటిని పూర్తి చేసామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోలీస్ బందోబస్తు పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ప్రశ్నపత్రాలు ఏర్పాటు చేసే చోట పోలీసు భద్రత కు గార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని, 144 సెక్షన్ ను కచ్చితంగా అమలు చేస్తామని, పరీక్ష రోజున జిరాక్స్ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైస్ లను తీసుకు వెళ్లకుండా తనిఖిని కట్టుదిట్టం చేయాలని, అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స తో పాటు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని ,అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఎవరు పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, ఎవరైనా వినికిడి లోపం ఉన్నవారికి స్ట్రికర్లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంతవరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని, మార్చి 31 లోపు రెగ్యులరేషన్ చేసుకున్న వారికి 25% రిబేట్ ఇస్తున్న విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ ఆమిత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# తీవ్ర విషాదం... ఎస్ఎల్బీసీ టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవసమాధి....

**టన్నెల్ లో 3 మీటర్ల లోతు బురదలో మృతదేహాలు....**

**ఆధునిక పరికరాలు, రాడార్ల సాయంతో మృతదేహాల గుర్తింపు....**

**మృతుల్లో ఇద్దరు ఇంజినీర్లు, ఆరుగురు కార్మికులు....**





నల్గొండ పిబ్రవరి 28(వుదయం ప్రతినిధి): ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలతో బయటపడతారని అందరూ ఆశించారు. కానీ ఈ ప్రమాదం చివరకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. టన్నెల్ లో 3 మీటర్ల లోతు బురదలో వీరి మృతదేహాలను గుర్తించారు. అత్యాధునిక పరికరాలు, రాడార్ల సాయంతో మృతదేహాలను గుర్తించడం జరిగింది. మృతదేహాల గుర్తింపులో ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం కీలక పాత్ర పోషించింది. మృతి చెందిన వారిలో ఇద్దరు ఇంజినీర్లు కాగా, మిగిలిన ఆరుగురు కార్మికులు. టన్నెల్ లో చిక్కుకున్న అందరూ మరణించారని నిర్ధారణ కావడంతో అక్కడ తీవ్ర విషాదం నెలకొంది. ఏడు రోజుల క్రితం గత శనివారం టన్నెల్ లో ప్రమాదం చోటుచేసుకుంది.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజాప్రతినిధులు...



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28,(వుదయం ప్రతినిధి )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు, పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## బర్డ్ ఫెస్టివల్ నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు



లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి): రేంజ్ పరిధిలోని వెంకట్రావుపేట చెరువు వద్ద శుక్రవారం అటవీ శాఖ అధికారులు బర్డ్ ఫెస్టివల్ నిర్వహించారు. సందర్భంగా లక్షెట్టిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి సుభాష్, బర్డ్స్ ఎక్స్పర్ట్ అధికారులు వైష్ణవి ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు పక్షులు, వాటి రకాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులు చెరువు వద్ద వివిధ రకాల పక్షులను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఓ సత్తయ్య, ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన





మెదక్, ( 2025 ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో శుక్రవారం మొదటి రోజు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస మాట్లాడుతూ... విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిలాషను పెంచాలన్నారు. మొత్తం 173 ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని, విద్యార్థులు బంగారు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాం కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా సైన్స్ డే



ముధోల్, ఫిబ్రవరి28 (వుదయం ప్రతినిధి)మానవ అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని బాసర శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు పటేల్ అన్నారు. గురువారం పాఠశాలలో సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త డా. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞన శాస్త్రం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, విజ్ఞ్యాన శాస్త్రం పై అవగాహన కల్పించి మాట్లాడారు.. వస్తువు మీద కాంతి కిరణం పడ్డప్పుడు అది పరావర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని సర్ సివి రామన్ 1928లో ఇదే రోజున వెల్లడించారని అన్నారు. ఆయన రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు రాజేశ్వర్, రవి కుమార్, శరత్ గైక్వాడ్, మహేష్, విమలత, సందీప్, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే వేడుకలు...

**జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో రిమోట్ సంసింగ్ జియోస్పేసియల్ టెక్నాలజీ పై అవగాహన సదస్సు...**
**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ జ్ఞానద డిగ్రీ కళాశాలలో సైన్స్ డే సందర్భంగా రిమోట్ సెన్సింగ్ జియోస్ఫేసియల్ టెక్నాలజీస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు కోస ఏర్పాటుచేసిన కార్యక్రమమని ఇటీవల ఈ డొమైన్ లో 17 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న తోగిటి ప్రేమ్ కుమార్ నిర్వహించిన రిమోట్ సెన్సింగ్ జియోస్ఫేషియల్ టెక్నాలజీ కేర్ పై వర్క్ షాప్ ను నిర్వహించారు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో విస్తారమైన అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రేరేపించడం పై ప్రభావంతమైన కెరియర్ల వైపు యువత మనసులను మార్గ నిర్దేశం చేయాలని ఉద్దేశంతో వర్క్ షాప్ వివిధ పరిశ్రమలలో జియోస్పేషియల్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వాస్తవ ప్రపంచ సవాలను పరిష్కరించడంలో ఈ అత్యాధునిక సాధనాల సామర్థ్యాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు వాతావరణ మార్పు ప్రణాళిక విపత్తు నిర్వహణ వ్యవసాయం పర్యావరణ పరిరక్షణ వంటి ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో రిమోట్ సెన్సింగ్ జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఎలా కీలకపాత్ర పోషిస్తున్నాయి అనే దానిపై విద్యార్థులు విలువైన మార్గదర్శకాలు పొందిన ఈ కార్యక్రమం తెలియజేశారు వాస్తవ ప్రపంచ అనువర్తనాలు పరిశ్రమ కోకడలు కెరీర్ మార్గాలను కవర్ చేస్తుందని ఈ డైనమిక్ డొమైన్ను నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానాన్ని విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని తెలియజేశారు జియోస్పేసియల్ టెక్నాలజీలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న అవసరాన్ని ప్రతిబింబిస్తుందని టెక్నాలజీల విప్లమాత్మక మార్పులు తెలియజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జ్ఞానోదయ డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చికెన్ తినడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు రావు...

**ఉడికించే సమయంలోనే బ్యాక్టీరియాలను మృతి చెందుతాయి..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్**





కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా బ్లడ్ ఫ్లూ పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆర్చరీస్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డు లో గల సారధి చికెన్ సెంటర్ లో శుక్రవారం చికెన్ మేళా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ విచ్చేసి చికెన్ పచ్చడి చికెన్ పకోడీ చికెన్ ఫ్రై రూపకంగా తయారు చేసిన వస్తువులతో పాటు బాయిల్డ్ ఎగ్ లను ప్రజలకు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చికెన్ ఒక పౌష్టికాహారం అని దాని తినడం వల్ల ఎలాంటి అనారోగ్యం రాదన్నారు అది ఉడికించే సమయంలోనే దానిలో ఉన్న బ్యాక్టీరియాలో మరణిస్తాయని అవి తినడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగవున్నారు కావున ప్రజలు అపోహలను తొలగించుకొని చికెను తినాలన్నారు ఈ సందర్భంగా సుమారు 2 క్వింటాళ్ల చికెన్ ను చికెన్ పచ్చడి చికెన్ పకోడీ చికెన్ ఫ్రై రూపకంగా తయారు చేసి వాటితోపాటు బాయిల్డ్ ఎగ్ లను కూడా స్నాక్స్ రూపకంగా అందించారు ఈసందర్భంగా వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆచరిస్ ఆర్మూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి మేళాలో చికెన్ పచ్చడి చికెన్ పకోడీ చికెన్ ఫ్రై బాయిల్డ్ ఎగ్ లను స్నాక్స్ రూపకంగా అందించినట్లు ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ భగవాన్ రెడ్డి మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ ను తెలిపారు ఈకార్యక్రమంలో సారధి చికెన్ సెంటర్ అధినేత పరుశురాం వెంకాబ్ చికెన్ వెంకటేశ్వర ఆర్చరీస్ ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ భగవాన్ రెడ్డి మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సైన్స్ యొక్క ఫలితాలు సామాన్య ప్రజలకు అందాలి







సంగెం ఫిబ్రవరి 28 వుదయం ప్రతినిధి జాతీయ శాస్త్రీయ దినోత్సవం నేషనల్ సైన్స్ డే సందర్భంగా. బిమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఎస్ ఎస్ ఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమంలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ చార్వాక మాట్లాడుతూ మనం నిత్య జీవితంలో ఉదయం లేవడం నుంచి రాత్రి పడుకునే వరకు ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ మనము ఉపయోగించే ఎన్నో వస్తువులు, పరికరాలు సైన్సు సూత్రాలపైన ఆధారపడి తయారు చేసిన వాటినే మనం వాడుతున్నాం. శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణల ఫలితాల కోసం కొన్ని సందర్భాలలో కొన్ని సంవత్సరాలపాటు శ్రమించి వారి వ్యక్తిగత సుఖాలను సైతం త్యాగం చేస్తారు. కొంతమంది శాస్త్ర వేత్తలు తమ జీవితాలను సైతం త్యాగం చేసినవారున్నారు. సివి రామన్ 1930వ సంవత్సరంలోనే భౌతిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నారన్నారు. ఈ ప్రయోగానికి ఫలితంగా నోబెల్ ప్రైజ్ ను అందుకున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రభుత్వం అందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ దొంగ బాబాలు దొంగ స్వామీజీలు మ్యాజిక్ ట్రిక్కులతో ప్రజలను ఏ విధంగా మోసం చేస్తారో తన మ్యాజిక్ షో ద్వారా చేసి వివరించారు. హారతి కర్పూరం మండించి నోట్లో వేసుకోవడం, ఇసుక నుండి విభూది తీయడం డబ్బులను సృష్టించడం, మంచినీటిని మండించడం ఇటువంటి మ్యాజిక్ ట్రిక్కులను చేసి అందులో ఉన్న రహస్యాలను విద్యార్థులకు వివరించారు. విజ్ఞాన శాస్త్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మరియు శాస్త్రవేత్తలు తమ ఫలితాలను సమాజానికి అందించడం కోసం ఎటువంటి త్యాగాలు చేశారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి , వెంకటేశ్వర్లు గారు, రణధీర్ రెడ్డి, ఎస్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు శివాజీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకిల్ పై నుండి పడి వ్యక్తి మృతి



హైదరాబాద్,ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): మర్పడగ గ్రామానికి చెందిన గుడికందుల బిక్షపతి వయస్సు40 సంవత్సరాలు పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు, ఇంట్లో సరుకులు తీసుకురావడానికి గాను గురువారం నాడు కిరాణా షాప్ కి వెళ్లి తిరిగి వస్తున్నా క్రమంలో బొంతల శ్రీనివాస్ రెడ్డి ఇంటి ముందు సైకిల్ అదుపుతప్పి క్రింద పడగ తలకు బలమైన రక్తగాయం అయ్యింది. సంఘటన చూసిన గ్రామస్తులు,కుటుంబ సభ్యులు బిక్షపతిని వెంటనే 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడని మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు త్రి టౌన్ పోలీసులు తెలిపారు

## ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా...

**అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**






కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశ వ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహదపడుతుందని ఆమె సూచించారు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానం అని దాని పైనే మన వ్యక్తి గత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు పొదుపు చేయడానికి బ్యాంకులు పోస్టాఫీసులు ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత భరోసా ఉంటుందని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్యమ్మ బిసి సంక్షేమ అధికారిణి సునీత జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసిన ప్రభుత్వానికి అభినందనలు...



కోరుట్ల ఫిబ్రవరి 28 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నందుకు రైతులు చాలా ఆనందంగా ఉన్నారని పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్ అన్నారు నియోజకవర్గంలోని పైడిమడుగు సహకర సంఘం ద్వారా గతంలో 501 టన్నుల యూరియా సరఫరా జరిగేదని ఇప్పుడు 11 నెలల కాలానికి గాను 450 టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని ఇంకా రానున్న రోజుల్లో యూరియా కూడా సరఫరా జరుగుతుందన్నారు కొందరు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కానీ నిన్న విమర్శించిన రైతులే ఒక్కొక్కరు మూడెకరాల రైతు 39 బస్తాల ఏరియా తీసుకెళ్లారని అలాగే నాలుగు ఎకరాల రైతు 29 బస్తాల తీసుకెళ్లారని ఒక ఎకరానికి మొక్కజొన్న కు మూడు బస్తాల వాడాలి వరి రెండు బస్తాలు యూరియా మాత్రమే రైతులు వినియోగిస్తారని ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకొని మళ్ళీ ప్రభుత్వాన్ని విమర్శించడం ఇకనైనా ప్రతిపక్షాలు మానుకోవాలని మరిపెల్లి జనార్ధన్ సూచించారు ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అశిరెడ్డి రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ ఎదండి మోహన్ రెడ్డి నరాల రాజశేఖర్ చిలువేరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## చదువుతో సంస్కారం తోడైతేనే విజయం వరిస్తుంది...

**విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**




మెట్ పల్లి ఫిబ్రవరి 28 (వుదయం విలేఖరి) చదువుతో పాటు సంస్కారం విద్యతో పాటు వినయం తోడైతేనే ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత కాలమిస్ట్ అన్నారు శుక్రవారం మెట్‌పల్లి తెలంగాణ మైనారిటీ పాఠశాల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో పరిశోధనలు చేసే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థుల్లో మానసిక ఆందోళన పెరిగిందని భయం వీడితేనే సత్ఫలితాలు అందుతాయని తెలిపారు సైన్స్ టెక్నాలజీ ఇంగ్లీష్ మ్యాథ్స్ రంగాల్లో నిష్ణాతులైన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు ప్రతి పరీక్షలో కొంత ఎక్కువ మార్కులను సాధిస్తూ తమ రికార్డును తానే బ్రేక్ చేస్తూ ఎదగాలన్నారు ఇంటర్‌లో 900 మార్కులు, 10వ తరగతిలో 9.0 గ్రేడ్ దాటిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ప్రకటించారు గౌరవ అతిథి లయన్ రాళ్లబండి శంకర ప్రసాద్? రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ గురువుల బోధనలు నమ్మిన వారందరూ తమ తమ జీవితాల్లో అద్భుతాలను సాధించారన్నారు మనిషిగా మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కనకం తిరుపతి తమ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు వేణుగోపాల్ కూడా పాల్గొని మాట్లాడారు ఈ వేదిక మీద రాజరాజేశ్వర లయన్స్ క్లబ్ సౌజన్యంతో 10వ తరగతి ఇంతటర్ విద్యార్థులకు 100 మందికి పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిల్స్ స్కేల్స్ ఉచితంగా వితరణ చేశారు

## స్టడీ టూర్ కు కేఎంసీ కార్పొరేటర్లు

పాలేరు, ఫిబ్రవరి 28(ఎ.ఎం.ఎస్): అభివృద్ధి చెందిన నగరాల్లో పాటిస్తున్న పద్ధతులను తెలుసుకునేలా కేఎంసీ కార్పొరేటర్లు, అధికారులను మూడు రోజుల పాటు స్టడీ టూర్ కు పూణే వెళ్లనున్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా కేఎంసీ నుండి 43 మంది కార్పొరేటర్లతో పాటు విభాగానికి ఒక అధికారి చొప్పున ప్రత్యేక బృందాన్ని పూణే పర్యటనకు పంపిస్తున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య వెల్లడించారు. మార్చి 6 నుంచి 8 వరకు ఈ బృందం పూణేలో పర్యటించనుంది.

